మహిళ లకు రుణాలిచ్చేది ఎప్పుడు?

ఇందిరా మహిళా శక్తి పథకం కింద రూ. 51 కోట్ల రుణాలిచ్చేందుకు ఎంపిక పేరిట కాలయాపన

మేడ్చల్, డిసెంబర్ 15(నమస్తే తెలంగాణ): ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళా సంఘాలకు రుణాలు ఎప్పుడిస్తారని మహిళా సంఘాల సభ్యులు ఎదురు చూస్తున్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని పురపాలక సంఘాల్లోని పేద మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం మెప్మా ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలు చేసేలా నిర్ణయం తీసుకున్నా.. ఇప్పటి వరకు అమలు కావడం లేదు. ఈ పథకం కింద మహిళా సంఘాల్లోని పేద మహిళలకు ఉపాధి కల్పనలో భాగంగా వివిధ ఉపాధి సంస్థలను ఏర్పాటు చేసుకునేందుకు రూ. 51 కోట్లను మంజూరు చేసినట్లు చెప్పుకుంటున్నప్పటికీ ఇప్పటి వరకు రుణాలు ఇవ్వలేదు. జిల్లాలోని నిజాంపేట్, జవహర్‌నగర్, పీర్జాదిగూడ, బోడుప్పల్, మేడ్చల్, తూంకుంట, నాగారం, దమ్మాయిగూడ, కొంపల్లి, దుండిగల్, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి పురపాలక సంఘాల్లో 7,245 మహిళా సంఘాలు ఉండగా వివిధ సంఘాల్లోని మహిళలకు రూ.51కోట్ల రుణాల ఆర్థిక సాయం అందించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద ఉపాధి కల్పనలో భాగంగా మహిళా సంఘాలకు రూ. 26 కోట్లు వెచ్చిస్తామని అధికారులు చెబుతుండగా వ్యక్తిగతంగా నిరుపేద మహిళలు చిన్న తరహా ఉపాధి సంస్థల ఏర్పాటుకు సంబంధించి రూ.25 కోట్లు అందజేయాలని నిర్ణయించినప్పటికీ అమలయ్యేది ఎప్పుడోనని మహిళలు పెదవి విరుస్తున్నారు.

రుణాలు ఇచ్చేది వీటికే...

మహిళా సంఘాలకు క్యాంటీన్లు, ఈవెంట్ మేనేజ్‌మెంట్, మీ సేవా కేంద్రం, స్ట్రీట్ వెండర్, కోల్డ్‌స్టోరేజీ యూనిట్లతో పాటు క్యాటరింగ్ సర్వీస్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు రుణాలు ఇచ్చే విధంగా నిర్ణయించారు. నిరుపేద మహిళల వ్యక్తిగత రుణాలకు సంబంధించి బేకరి, డెయిరీ ప్రొడక్ట్స్, కూరగాయలు, పండ్ల దుకాణాలు, మైక్ సెట్, బ్యూటీ వెల్‌నెస్ సెంటర్లు, టెంట్‌హౌజ్, ఫ్యాన్సీ స్టోర్, కిరాణ జనరల్ స్టోర్స్, ఫుడ్‌కు సంబంధించిన దుకాణాలను ఏర్పాటు చేసుకోవచ్చు. జిల్లాలోని అధికార యంత్రాంగం మాత్రం రుణాల మంజూరుకు మహిళా సంఘాల ఎంపికలో నిమగ్నమయ్యారు. రుణాల మంజూరుకు అర్హులైన మహిళా సంఘాలతో పాటు వ్యక్తిగత రుణాలు అందించేలా కసరత్తు చేస్తున్నట్లు చెబుతున్నారు. ఏది ఏమైనప్పటికీ రుణాల మంజూరు మాత్రం ఎప్పుడు చేస్తారన్నది ఎదురు చూడాల్సిన పరిస్థితి.

18న దోస్తోయేవ్ స్కీ 'ది ఇడియట్' నవల ఆవిష్కరణ

ఆవిష్కరించనున్న భారత రష్యా మాజీ రాయబారి దాట్ల బాల వెంకటేశ్

సిటీబ్యూరో, డిసెంబర్ 15(నమస్తే తెలంగాణ): ప్రఖ్యాత రష్యన్ రచయిత దోస్తోయేవ్ స్కీ రాసిన '' ది ఇడియట్'' నవలను అడ్వకేట్ వేణుగోపాల్ రెడ్డి తెలుగులోకి 'ఇడియట్' పేరుతో అనువదించారు. ఈ పుస్తకావిష్కరణ ఈ నెల 18న బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సాయంత్రం 6 గంటలకు జరగనుంది. భారత రష్యా మాజీ రాయబారి దాట్ల బాల వెంకటేశ్ వర్మ ఈ పుస్తకాన్ని ఆవిష్కరించనున్నారు. దోస్తోయేవ్ స్కీకి మరణ శిక్షపడటం.. అందుకు ఆయన పడిన వేదన దరిమిలా సంక్రమించిన మూర్ఛరోగం అనేకానేక నైతిక, తాత్విక, ఆధ్యాత్మిక విషయాల గురించి విపులంగా వివరించారు. ధారావాహికగా పుస్తక రూపంలోకి వచ్చిన 18 ఏండ్లకే ఈ నవల తొలి ఆంగ్ల అనువాదం ఇంగ్లిష్ సాహిత్య లోకంలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. భారతీయ భాషల్లో హిందీ, బెంగాలీ, మలయాళం తర్వాత తెలుగులోకి విడుదల కాబోతుండటం విశేషం.

21న 'రమాయణం-1' పుస్తకావిష్కరణ

సిటీబ్యూరో, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ): నెల్లుట్ల రమాదేవి రచించిన 'అశ్రువర్ణం' కవితా సంపుటి, 'రమాయణం-1' పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని ఈనెల 21న నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పొట్లపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి డా.నందిని సిధారెడ్డి, డా.ఏనుగు నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారని పేర్కొన్నారు.

రామకృష్ణ శర్మ కవిత్వం సమాజ ప్రగతికి దోహదం

అనంత కవితా లహరి పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, గౌరీశంకర్

తెలుగు యూనివర్సిటీ, డిసెంబర్ 15: రామకృష్ణ శర్మ కవిత్వం సమాజ ప్రగతికి దోహదపడే విధంగా ఉన్నదని, ప్రతి ఒక్కరూ చదవాలని ఓయూ తెలుగు శాఖ పూర్వ అధ్యక్షుడు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం తెలుగు భాషా చైతన్య సమితి ఆధ్వర్యంలో ప్రముఖ కవి వేమూరి అనంత రామకృష్ణ శర్మ రచించిన అనంత కవితా లహరి పుస్తకావిష్కరణ సభ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓయూ తెలుగు శాఖ పూర్వ అధ్యక్షుడు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ.. సమాజ ప్రగతికి దోహదపడే అనంత కవితా లహరిని ప్రతి ఒక్కరూ చదవాలని సూచించారు. భక్తి, ఆధ్యాత్మిక, సామాజిక అంశాలు, ప్రకృతి ప్రజల్లో సద్భావనం అంశాలను ప్రేరేపించేలా ఈ పుస్తకం ఉందన్నారు. భాష, భావంలో స్పష్టత.. శర్మ కవితలో ఉన్నాయని తెలుగు వర్సిటీ పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీశంకర్ పేర్కొన్నారు. సిటీ అడిషనల్ డీసీపీ సీపీటీసీ రాందాస్ తేజావత్, పిల్లలమర్రి రాములు, డాక్టర్ ఎన్.బాలాచారి, నాలేశ్వరం శంకరం పాల్గొని రచయిత శైలిని ప్రశంసించారు. ప్రముఖ కవయిత్రి డాక్టర్ రాధా కుసుమ ఆధ్వర్యంలో జరిగిన కవి సమ్మేళనంలో పలువురు కవులు కవితలను చదివి వినిపించారు. కురుగంటి కళాక్షేత్రం, మయూరి అకాడమీ రాజేశ్వరి శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి, భరత నాట్య ప్రదర్శనలు అలరించాయి.సంస్థ అధ్యక్షుడు బడేసాబ్, కవి సురేశ్ పాల్గొన్నారు.

వెయ్యి కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

మాట్లాడుతున్న వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షుడు సంగమేశ్వర్

చిక్కడపల్లి, డిసెంబర్ 15: అన్ని రంగాల్లో వెనకబడిన వీరశైవ లింగాయత్ లింగ బలిజ కులానికి వెయ్యి కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షుడు సంగమేశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ప్రధాన కార్యదర్శి దినేశ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సంగమేశ్వర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి బసవ భవనం నిర్మాణానికి నిధులు కేటాయించి వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. తమ డిమాండ్ల పరిష్కారం కోసం ముఖ్యమంత్రిని కలుస్తామని తెలిపారు. సంఘం గౌరవ అధ్యక్షుడు వెన్న ఈశ్వరప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో తమ కులస్తులు 40 లక్షలకు పైగా ఉన్నారని, వారి అభివృద్ధి సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రాచప్ప, శివకుమార్, రవికుమార్, మల్లికార్జున్, శ్రావణి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

సెన్సార్ బోర్డు సభ్యురాలిగా భవాని కళ్లెపు

సిటీబ్యూరో, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ): సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సెన్సార్) ఇటీవల ఏర్పాటైన అడ్వయిజరీ కమిటీకి హైదరాబాద్‌కు చెందిన భవానీ కళ్లెపు నూతన సభ్యురాలిగా నియామకమైంది. సామాజిక సేవతో పాటు సాంస్కృతిక తదితర కార్యక్రమాల రంగంలో ముందున్న భవానీ సేవలకు గుర్తింపుగా ఈ పదవి వరించింది. భవానీ మాట్లాడుతూ.. తనకు ఈ పదవి వరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కమిటీ నియమాలు, నిబంధనలు, సలహాలు, సూచనలకు తనవంతు సహకారం ఎళ్లవేళలా ఉంటుందని వివరించారు. బోర్డు నిబంధనలకు లోబడి అధికారులతో పాటు తోటి కమిటీ సభ్యులను కలుపుకొని పనిచేస్తానన్నారు. తన నియామకం పట్ల కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తాను రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నట్లు వివరించారు. భవానీ ఎంపిక పట్ల రవి దన్నపునేని, వాసుదేవ రావు, అజిత్ సాగి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

శబరిమలకు ప్రత్యేక రైళ్ల ఏర్పాటు

సౌకర్యాలు అంతంత మాత్రమే

అయ్యప్ప భక్తుల రద్దీకి అనుగుణంగా

రైళ్లు ఏర్పాటు చేస్తున్నాం : ఎస్‌సీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ) : దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని తెలంగాణ, ఏపీ తెలుగు రాష్ట్రాల నుంచి అయ్యప్ప భక్తుల కోసం ప్రత్యేక రైళ్ల ఏర్పాటు ప్రక్రియ కొనసాగుతుంది. ముఖ్యంగా సికింద్రాబాద్, కాచిగూడతో పాటు విజయవాడ, గుంటూరు, నర్సాపూర్, విశాఖపట్నం వంటి పలు రైల్వే స్టేషన్ల నుంచి కేరళ రాష్ట్రంలోని కొల్లం, కొట్టాయం వంటి రైల్వే స్టేషన్ల వరకు ప్రత్యేక రైళ్లు నడిపిస్తున్నారు. ఈ మేరకు ఈ నెలలో దాదాపు 150కి పైగా శబరిమల కోసం ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. అయితే శబరి ప్రత్యేక రైళ్ల ఏర్పాటు ప్రక్రియ వచ్చే నెలాఖరు వరకు ఉంటుందని రైల్వే అధికారులు తెలిపారు. ఇదిలా ఉంటే శబరిమల కోసం రైల్వే శాఖ ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక రైళ్లలో 30 శాతానికి పైగా అధిక చార్జీలు వసూలు చేస్తున్నారు కాని, వాటిని రెగ్యులర్ రైళ్ల మాదిరిగా సౌకర్యాలు లేవని, పైగా అపరిశుభ్రంగా ప్రత్యేక రైళ్లు ఉంటున్నట్లు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్లీన్ చేయడం లేదని, మరుగుదొడ్ల నిర్వహణ కూడా సరిగా లేదని, దాని వల్ల అయ్యప్ప భక్తులు ఇక్కట్లు ఎదుర్కొనే పరిస్థితులు ఉన్నాయని అంటున్నారు. దీనిపై దక్షిణ మధ్య రైల్వే అధికారులు స్పందించి తగిన నిర్ణయం తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

తెలుగు జాతి గర్వించే మహోన్నతులు బాపు, రమణ

బంజారాహిల్స్ : తెలుగు జాతి గర్వించే మహోన్నతులు బాపు, రమణ అని మాజీ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి అన్నారు. ఆదివారం బాపు, రమణ అకాడమీ ఆధ్వర్యంలో ప్రసాద్ ల్యాబ్స్‌లో ఏర్పాటు చేసిన బాపు-రమణ 2024 పురస్కారోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన రమణాచారి ప్రారంభించి మాట్లాడారు. ఒకరు చిత్రకారుడిగా, మరొకరు రచయితగా ఉన్నప్పటికీ ఇద్దరూ భిన్నత్వంలో ఏకత్వంలా నిలిచారన్నారు. అనంతరం ప్రముఖ సినీ రచయిత ఆకెళ్ల వెంకట సూర్యనారాయణకు బాపు, రమణ జీవిత సాఫల్య పురస్కారం, కార్టూనిస్టు సురేంద్రకు బాపు, రచయిత భువనచంద్రకు రమణ పురస్కారాలను అందజేశారు. అనంతరం కార్టూనిస్టు గాంధీ రచించిన మనోహరాలు - గాంధీ కార్టూన్లు సంకలనాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల, సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్, నటుడు ఉత్తేజ్ పాల్గొన్నారు.

బాపు, రమణ జీవిత సాఫల్య పురస్కారాన్ని వెంకట సూర్యనారాయణకు అందజేస్తున్న రమణాచారి

గ్రూప్-2 పరీక్ష నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు

మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 15: గ్రూప్-2 పరీక్ష నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ హెచ్చరించారు. ఘట్‌కేసర్ మండలంలో గ్రూప్-2 పరీక్ష జరుగుతున్న అంకుషాపూర్‌లోని ఏసీ ఇంజినీరింగ్ కళాశాల, ఎదులాబాద్‌లోని మేగా మహిళా ఇంజినీరింగ్ కళాశాలను కలెక్టర్ ఆదివారం తనిఖీ చేశారు. పరీక్ష ప్రశాంతంగా జరుగుతుందా? సీసీ కెమెరాలు పని చేస్తున్నాయా? అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పరీక్ష నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పరీక్ష నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ప్రతి ఒక్కరూ నిరంతరం అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరిగినా చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు. కలెక్టర్ పర్యటనలో కళాశాలల ప్రిన్సిపాల్స్, ఎగ్జామ్ కంట్రోలర్, పోలీసు అధికారులు ఉన్నారు.

ఏసీ ఇంజినీరింగ్ కళాశాలలో గ్రూప్-2 పరీక్ష వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ గౌతమ్

నెక్లెస్‌రోడ్‌లో రన్ ఫర్ గోమాత కార్యక్రమంలో గోపు భక్తులు, యువతీ, యువకులు

గోమాతను జాతీయ ప్రాణిగా గుర్తించాలి

నెక్లెస్ రోడ్‌లో రన్ ఫర్ గోమాత

ఖైరతాబాద్, డిసెంబర్ 15: గోమాతను జాతీయ ప్రాణిగా గుర్తించాలని శ్రీ దక్షిణేశ్వర్ కేదార్‌నాథ్ మందిర్ ట్రస్ట్, సర్వదళ గోరక్ష మంచ్, దేవభూమి ఉత్తరాఖండ్ సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్‌ప్లాజా వద్ద రన్ ఫర్ గోమాత పేరుతో 5కే రన్, వాక్ నిర్వహించారు. ఈ రన్‌ను నిర్వాహకులు, గోభక్తులు రామ్‌భాటీ, మోహన్ చౌదరి, మంగళారం పవార్, హుక్మా రామ్ సాన్సూరా, సోనారాం తిలాయదా, వికాస్ శర్మతో కలిసి ప్రారంభించారు. ఈ రన్‌లో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీడీ ఛావన్, దీప్తి రావత్, ప్రేమా నయాల్, కవితా నేగి, బద్రీ, దీపాశర్మ, జైపాల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పెత్తందారీ వ్యవస్థ పై పోరాడిన వీరనారి ఐలమ్మ

దుండిగల్‌లో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే వివేకానంద్



చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్, కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ

దుండిగల్,డిసెంబర్15: పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. నియోజకవర్గం పరిధి, దుండిగల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమంలో స్ఫూర్తినిచ్చిందని, ఐలమ్మ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, జక్కుల కృష్ణయాదవ్, గోపాల్‌రెడ్డి, విజయ శ్రీనివాస్ యాదవ్, ఆనంద్ కుమార్, నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు విష్ణువర్ధన్ రెడ్డి, సీనియర్ అడ్వకేట్ విజయ గోపాల్‌రావు, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవీందర్ యాదవ్, రజక సంఘం సభ్యులు యు.జనార్దన్, సత్తయ్య, రమేశ్, రవీందర్, యాదయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాష వైభవాన్ని చాటి చెప్పాలి

కరదీపికను ఆవిష్కరించిన మాజీ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి

ముషీరాబాద్, డిసెంబర్ 15: తెలుగు భాష గొప్పతనం, దాని వైభవాన్ని నేటి తరాలకు చాటి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని మాజీ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి అన్నారు. ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో జరిగిన చిమ్మపూడి ఫౌండేషన్ 5వ వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పెద్దలు ఎందరో గతంలో భువన విజయం రూపకం ప్రదర్శించి ప్రాచుర్యం కల్పించారని, దానికి కొనసాగింపుగా యువత అందిపుచ్చుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం కళాకారులను సత్కరించారు. ఈ సందర్భంగా యువ భువన విజయం సాహిత్య సంగీత రూపకం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సాధన నరసింహాచార్య, ముక్తేవి భారతి, మల్లాప్రగడ శ్రీమన్నారాయణ మూర్తి, లలిత వాణి, అన్నదానం దివాకర్, యదుమోహన్, చిమ్మపూడి ఫౌండేషన్ అధ్యక్షుడు చిమ్మపూడి శ్రీరామమూర్తి, మురళీకృష్ణ, సుభాషిణి, అప్పాజీ శ్రీనివాస్, మోహనకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లారింజెక్టోమి సొసైటీ వార్షికోత్సవాలు

అపోలో మెడికల్ కాలేజీ ఆడిటోరియంలో లారింజెక్టోమి సొసైటీ వార్షికోత్సవాల్లో పాల్గొన్న స్వర పేటిక తొలగింపబడిన బాధితులు

బంజారాహిల్స్, డిసెంబర్ 15: గొంతు క్యాన్సర్ బారినపడి స్వరపేటిక తొలగింపు శస్త్ర చికిత్స చేయించుకుని కోలుకున్న బాధితులకు ఆత్మవిశ్వాసం కల్పించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన 'లారింజెక్టోమి సొసైటీ' 25వ వార్షికోత్సవాన్ని జూబ్లీహిల్స్‌లోని అపోలో మెడికల్ కాలేజీ ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వరపేటిక తొలగించబడిన పలువురు బాధితులు పునరావాస కార్యక్రమంతో సాధించిన పురోగతిని గురించి తమ అనుభవాలు పంచుకున్నారు. మాట్లాడే సామర్థ్యాన్ని పెంచడంతో పాటు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచేలా, సామాజిక వృత్తి పరమైన అవసరాలను తీర్చేలా తమ సొసైటీ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని లారెంజెక్టమీ సొసైటీ వ్యవస్థాపకుడు డా.ఉమానాథ్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో డా.అభిషేక్, డా. రవీంద్రబాబు, డా. సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఒకే దేశం, ఒకే ఎన్నిక.. నియంతృత్వానికి దారి

- రాజ్యాంగాన్ని ధ్వంసం చేసే కుట్రలో బీజేపీ
- సీపీఎం పాలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు

సిటీబ్యూరో, డిసెంబర్15(నమస్తే తెలంగాణ)/చిక్కడపల్లి : కాంగ్రెస్ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడితే..రాజ్యాంగాన్ని బీజేపీ ధ్వంసం చేస్తున్నదని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు విమర్శించారు. ప్రపంచంలో ఎలక్టోరల్ డిక్టేటర్‌షిప్ అనే కొత్త సంస్కృతి తెరపైకి వచ్చిందని వివరించారు. ఇది సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు. ఒకే దేశం-ఒకే ఎన్నిక కూడా నియంతృత్వానికి దారి తీస్తుందని చెప్పారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) సీనియర్ నాయకుడు అక్షయ్ కుమార్ దత్ ప్రథమ వర్ధంతి ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. భారతీయులు విశ్వ మానవులని, వారికి స్ఫూర్తి రాజ్యాంగమేనన్నారు. అక్షయ్ కుమార్ దత్ విశ్వ మానవుడని కొనియాడారు. లౌకికవాది, మానవతావాది, సమతావాది, కులం, మతం, ప్రాంతం, రంగులకు అతీతంగా సమానత్వం కోరుకున్న వారు విశ్వ మానవులని చెప్పారు. దత్ అస్థిత్వం విశ్వ మానవ లక్షణం అన్నారు. భారతీయులందరికి సమానమైన హక్కులు ఉండాలని.. అమెరికా లాంటి పెట్టుబడిదారీ దేశాల్లో అమలవుతున్న పౌరసత్వ ప్రాతిపదిక జాతీయ వాదం (సిటిజన్ బేస్డ్ నేషనలిజం) మన దేశంలో అమలు కాకుండా అడ్డుకోవడానికి ముస్లింలను మినహాయించి పౌరసత్వ సవరణ చట్టం చేయబూనుకున్నారని ఆరోపించారు. రాజ్యాంగ లక్ష్యాలైన ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సమాఖ్యవాదం, సామాజిక న్యాయం, సామ్యవాదం కాపాడబడాలని చెప్పారు. మతం వ్యక్తిగతమని.. రాజ్యం జోక్యం ఉండకూడదన్నారు. పెట్టుబడి దారి సమాజంలో అసమానతలు పెరిగాయని ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారీ వ్యవస్థ పట్ల వ్యతిరేకత, సామ్యవాద భావనకు మద్దతు పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, సీఐటీయూ ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య, టీఎస్ యూటీఎఫ్ సీనియర్ నాయకులు మాణిక్ రెడ్డి, నరహరి, కమలకుమారి, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

అరుణోదయ 50 వసంతాల సభలు ముగింపు

సమావేశంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య గౌరవ అధ్యక్షురాలు విమలక్క

చిక్కడపల్లి, డిసెంబర్ 15: అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య 50 వసంతాల సభలు శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రతినిధుల సభతో ముగిసింది. సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మల్సూర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు పాల్గొని మాట్లాడారు. ప్రజా సాంస్కృతిక ఉద్యమంలో ఎదురవుతున్న సవాళ్లు అనే అంశంపై అంబటి నాగయ్య ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా అరుణోదయ సావనీర్‌ను ఆవిష్కరించారు. అరుణోదయ సమాఖ్య గౌరవ అధ్యక్షురాలు విమలక్క, శ్రీనివాస్, భాస్కర్ నాయక్, రచయిత్రి జూపాక సుభద్ర, మాసార్జీ, భూపాల్, కరుణ, నాగరాజు, జనార్దన్, రాములు పాల్గొన్నారు.

విప్లవోద్యమ రూపశిల్పి కొండపల్లి సీతారామయ్య

తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ

రచనలను ఆవిష్కరిస్తున్న విరసం సీనియర్ నాయకురాలు కృష్ణాబాయి, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ

చిక్కడపల్లి, డిసెంబర్ 15: విప్లవోద్యమం నిర్మాత కొండపల్లి సీతారామయ్య రచనలు వెలుగులోకి రావడం హర్షణీయమని తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కేఎస్.మెమోరియల్ కమిటీ ఆధ్వర్యంలో కొండపల్లి సీతారామయ్య సంపూర్ణ రచనల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విరసం సీనియర్ నాయకురాలు కృష్ణాబాయి కొండపల్లి సీతారామయ్య రచనలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ.. తొలిదశ తెలంగాణ ఉద్యమం 1969లో ప్రారంభమైతే దానికి ఆదిలోనే మద్దతు నిలిచి పీపుల్స్ వార్ పార్టీగా తన శ్రేణులను సన్నద్ధం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది శివాజీ, సామాజిక కార్యకర్త సుధాకర్, రచయిత ఈ.కె.ప్రభాకర్, ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత, సాంబమూర్తి, సంధ్య, జర్నలిస్టు తాయమ్మ కరుణ, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా హెచ్‌సీఎల్ సైక్లథాన్

పాల్గొన్న 1500 మంది సైక్లిస్టులు

హెచ్‌సీఎల్ సైక్లథాన్ హైదరాబాద్ మొదటి ఎడిషన్ కార్యక్రమంలో పాల్గొన్న సైక్లిస్టులు

శేరి లింగంపల్లి, డిసెంబర్15: ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో హెచ్‌సీఎల్, భారతీయ సైక్లింగ్ సమాఖ్యల ఆధ్వర్యంలో ఆదివారం ''హెచ్‌సీఎల్ సైక్లథాన్ హైదరాబాద్'' మొదటి ఎడిషన్ ఉత్సాహంగా సాగింది. దాదాపు 1500 మంది ఈ సైక్లథాన్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. స్టాటజీ హెచ్‌సీఎల్ గ్రూప్ అధ్యక్షుడు సుందర్ మహాలింగం, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రజల్ చందోలియా, హెచ్‌సీఎల్ టెక్ బిజినెస్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పవన్ వాడపల్లి, హెచ్‌సీఎల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శివప్రసాద్, నిర్మలా దాట్ల, సీఎఫ్ఐ డైరెక్టర్ వీఎన్ సింగ్ ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఊ